# BOARD OF INTERMEDIATE EDUCATION (AP)

## SENIOR INTER TELUGU

## MODEL PAPER

**Time: 3 hours** **Max. Marks: 100**

సూచన: ప్రశ్న పత్రం ప్రకారం వరుసక్రమంలో సమాధానాలు రాయండి.

**I.** కింది పద్యాల్లో ఒకదాన్ని పాదభంగం లేకుండా, పూరించి భావం రాయండి. **1 × 8 = 8**

**1.** ప్రారంభించిన వేదపాఠమునకున్ బ్రత్యూహమౌనంచునో
ఏరా తమ్ముడ! నన్ను జూడ జనుదే వెన్నాళ్ళనో యుండి, చ
క్షూ రాజీవయుగంబు వాచె నిను గన్‌గోకున్‌కి, మీ బావయున్
నీ రాకల్ మదిగోరు జంద్రు పొడుపున్ నిరాకరంబుంబలెన్

**2.** విరిగె పరాధికార పరపీడిత దుఃఖకుజంబు; తోచెనా
ధరణి స్వతంత్రచూతము, సుధామయ పక్వఫలంబు లిచ్చు సో
దరవరులార! పోషణ విధానము నారసి పెంచకుండినన్
పురువులుముట్టి పర్ణఫల పుష్పమలం దిని పాడు సేయవే!

**II.** కింది ప్రశ్నల్లో ఒకదానికి 20 పంక్తుల్లో సమాధానం రాయండి. **1 × 6 = 6**

**1.** కిరాతకుడు అర్జునుడిని యుద్ధానికి ప్రేరేపించిన తీరును తెలపండి.

**2.** ఆకాంక్ష కండిక ద్వారా కవి జాతికి ఇచ్చిన సందేశం ఏమిటి?

**III.** కింది ప్రశ్నల్లో ఒకదానికి 20 పంక్తుల్లో సమాధానం రాయండి. **1 × 6 = 6**

**1.** గోలకొండ పట్టణంలో వర్తక వాణిజ్య విశేషాలను తెలపండి.

**2.** నాలుగు తెలుగు జాతీయాలను ఉదాహరణలతో వర్ణించండి.

**IV.** కింది ప్రశ్నల్లో రెండింటికి 15 పంక్తుల్లో సమాధానాలు రాయండి. **2 × 4 = 8**

**1.** కనువిప్పు నాటిక సారాంశం

**2.** రైతు ఆర్థిక పరిస్థితులను పేర్కొనండి.

**3.** కొమరయ్య పాత్ర స్వభావాన్ని వివరించండి.

**4.** నాటిక నామ సార్థకమెట్టిది?

**V.** కిందివాటిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. **2 × 3 = 6**

**1.** పుళిందాడిప మేమిటికి బలికె డీ భంగిన్?

**2.** సాలగ్రామ ఖనింజనించునెకదా జాతిన్నుపాషాణముల్

**3.** రాత్రికి వచ్చిన చుట్టంలా తిష్టనేస్తుంది తీరిగ్గా?

**4.** కొలువు కుదిరి ఎన్నాళ్లయిందో?



www.eenadupratibha.net

**VI.** కిందివాటిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. **2 × 3 = 6**

**1.** ఏడ్చేవాళ్లకు చన్నీళ్లు ఆసరన్నట్టు

**2.** పరువూ పోతుంది, పరపతి పోతుంది

**3.** అంతా చెప్పనిచ్చి సీతకు రాముడేంకావాలంటే?

**4.** పండించే వరకే పంట మనది

**VII.** కిందివాటిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. **2 × 2 = 4**

**1.** నిగమశర్మ రాక కోసం అక్క ఎలా ఆరాటపడింది?

**2.** స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారెవరు?

**3.** పసివాడిపై కురిసే వర్ష స్వభావాన్ని తెలపండి.

**4.** బాల జీతగాని వేషధారణ తెలపండి.

**VIII.** కిందివాటిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. **2 × 2 = 4**

**1.** ఎద్దును కొన్న కొత్తలో యజమాని ఎలా గౌరవించేవాడు?

**2.** లేపాక్షి శిల్ప సౌందర్యాన్ని తెలపండి.

**3.** కుటుంబాల్లో స్త్రీలపై అణిచివేత ఎలా ఉండేది?

**4.** చార్లీచాప్లిన్ తల్లిని పరిచయం చేయండి.

**IX.** కింది ప్రశ్నలన్నింటికీ ఒక వాక్యంలో సమాధానాలు రాయండి. **6 × 1 = 6**

**1.** శివుడి చాపం పేరు?

**2.** నిగమశర్మ చదువులను తోటివారేమని భావించారు?

**3.** ఇంద్రుడి ఆయుధం పేరు?

**4.** గొలుసులో బలమైంది?

**5.** ఫైవర్స్ ఫ్రంట్‌ను స్థాపించింది ఎవరు?

**6.** చరిగొండ ధర్మన బిరుదు పేర్కొనండి.

**X.** కిందివాటిలో ఒకదాని లక్షణాలు తెలిపి ఉదాహరణతో వివరించండి. **1 × 6 = 6**

**1.** వృత్త్యానుప్రాస

**2.** స్వభావోక్తి

**3.** రూపకాలంకారం

**XI.** కింది ప్రశ్నలన్నింటికీ ఒక వాక్యంలో సమాధానాలు రాయండి. **6 × 1 = 6**

**1.** అలంకారాలు ఎన్ని రకాలు?

**2.** అంత్యానుప్రాసకు ఉదాహరణ రాయండి.

**3.** ఉపమేయం అంటే ఏమిటి?

**4.** ఉపమాన, ఉపమేయాలకు అభేదం చెప్పే అలంకారం ఏది?

**5.** కావ్య సౌందర్యాన్ని కలిగించేవి ఏవి?

**6.** 'కమలాక్షు నర్చించు కరములు కరములు' ఏ అలంకారం?

**XII.** కింది పదాల ఆధారంగా సంభాషణను రాయండి. **1 × 6 = 6**

ఆదాయం - దరఖాస్తు - ఉపకారవేతనం

**XIII.** కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలు రాయండి. **5 × 1 = 5**

**అ)**

**1.** భాషాభాగాలు ఎన్ని రకాలు?

**2.** అవ్యయం అంటే ఏమిటి?

**3.** రాణి మంచి తెలివి గల అమ్మాయి. ఈ వాక్యంలో విశేషణం ఏమిటి?

**4.** రవి మార్కెట్‌కు వెళ్లాడు. ఈ వాక్యంలోని క్రియా పదం రాయండి.

**5.** నామవాచకం అంటే ఏమిటి?

**ఆ)** **5 × 1 = 5**

**1.** భావదోషానికి ఒక ఉదాహరణ రాయండి.

**2.** క్రియ అంటే ఏమిటి?

**3.** శార్దూలం ఏ జాతి పద్యం?

**4.** వర్ణమార్పిడి అంటే ఏమిటి?

**5.** వాక్యదోషాలు ఎన్ని రకాలు?

**XIV.** కింది ప్రశ్నలన్నింటికీ ఒక వాక్యంలో సమాధానాలు రాయండి. **6 × 1 = 6**

**1.** వజ్రాలకు పుట్టినిల్లు ఏది?

**2.** గోపిచంద్ రచించిన రెండు నవలల పేర్లు తెలపండి.

**3.** 'లేపాక్షి బసవయ్య లేచి రావయ్య' అని పిలిచిన కవి ఎవరు?

**4.** ఉడుము ఏ జాతికి చెందిన జంతువు?

**5.** ఒడి బియ్యం ఆచారం దేనికి ప్రతీక?

**6.** హిట్లర్ చర్యలను నిరసిస్తూ చార్లీచాప్లిన్ తీసిన సినిమా ఏది?

**XV.** కిందివాటిలో ఒకదాని లక్షణాలు తెలిపి, ఉదాహరణలతో వివరించండి. **1 × 6 = 6**

**1.** ఉత్పలమాల

**2.** మత్తేభం

**3.** తేటగీతి

**XVI.** కింది ప్రశ్నలన్నింటికీ ఒక వాక్యంలో సమాధానాలు రాయండి. **6 × 1 = 6**

**1.** గురువు అంటే ఏమిటి?

**2.** చంపకమాల గణాలు ఏవి?

**3.** ప్రాస అంటే ఏమిటి?

**4.** సీస పద్యానికి అనుబంధంగా ఏయే పద్యాలు ఉండాలి?

**5.** కందనమునకు గల ప్రసిద్ధి ఏమిటి?

**6.** శార్దూలంలోని గణాలు ఏవి?

**రచయిత: ఎం. మహేశ్వర నాయుడు**

www.eenadupratibha.net